చాల అవసరము. ప్రభుత్వమువారిటీవల నేర్పరచిన దేశీయవైద్యుల "సెంట్రలుబోర్డు" ఇందుకు చాలవరకు పనికివచ్చును. ప్రభుత్వమువారిచే నేర్పరుపబడిన దేశీయవైద్యపట్టభద్రులనే గాక, పది వత్సరములు వృత్తియందున్న దేశీయవైద్యుల నందరను గూడ ఈ కేంద్ర సంఘము సభ్యులుగ జేర్చి, కొన్నికట్టుబాటులకిందకు దెచ్చుట కాసంఘ ముద్దేశింపబడెను. కాని, ఆ సంఘము నెలకొల్పబడి సుమారు తొమ్మిది వత్సరము లైనను, అందలిసభ్యుల సంఖ్య 12 వేలకు మించినటుల కనుపింపదు. పట్టణుల నందని ఇంతమంది దేశీయవైద్యుల నీ కేంద్రసంఘమున సభ్యులుగ జేర్చుకొనుటను ఆక్షేపించుచు, వారిని సభ్యత్వముల నుండి ఏల తొలగింపరాదో తెలుపవలసిన దని ప్రభుత్వమువారిటీవల కేంద్రసంఘమువారిని అడిగినటు తెలియుచున్నది. ఈ సంఘము మొదట నెట్టి యుద్దేశముతో ప్రారంభింపబడినదో సరిగ పరిశీలించి యున్నచో, ప్రభుత్వమువారీ విధముగ ప్రశ్నించి యుండరు ఈ రాష్ట్రమున గల 45 వేల గ్రామములలో సుమారు 45 వేల వరకైనను దేశీయవైద్యు లుందురని లక్ష్మీపతిగారి అభిప్రాయము. ఆ సంఖ్యతో పోల్చినయెడల, కేంద్ర సంఘమున సభ్యులుగ జేరినవారి సంఖ్య నాల్గవవంతుకంటె యెక్కువ లేదు. కేంద్రసంఘమువారు మిగిలిన వారిని గూడ ఆకర్షింపగల్గిన బాగుండెడిది. అయినను ఇపు డున్న సభ్యత్వముతో దేశీయవైద్యవృత్తి నవలంబింపగోరువారికి అనుసరణీయమగు కట్టుబాటులను నిర్ణయించి ప్రజాసేవయే పరమార్థముగ గల ఉన్నత సంప్రదాయములను, అన్ని ప్రాంతములను అమలు జరుపుట కష్టము గాదు. ప్రభుత్వమువారు పై ఆక్షేపణ నుపసంహరించుకొని కేంద్రసంఘమువారికి అవసర మగు సౌకర్యముల నన్నిటిని ఒసగెద రని ఆశించెదము.

కార్మికులు — యుద్ధసహకారం

నిన్నటిరోజున ఢిల్లీలో జరిగిన కార్మికమంత్రుల మూడవ వార్షిక సమావేశపు ప్రారంభోత్సవం చేస్తూ భారత ప్రభుత్వపు కార్మికశాఖా సభ్యులు సర్ ఫిరోజ్‌ఖాన్ నూన్ గారు ఇట్లన్నారు: "హిందూదేశచరిత్రలో ఇదివరకెన్నడుగానీ నేటివలె కార్మికసమస్యలు అతిత్వరగా పరిష్కారం కావలసిన అవసరం ఏర్పడి వుండలేదు. మన యుద్ధనిర్మాణ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగవలెనంటే ఏమైనానరే, సమ్మెలు, లాకౌటులు నివారింపబడాలి. కార్మిక సమస్యలను, పారిశ్రామిక సమస్యలను సానుభూతితోను, దూరదృష్టితోను పరిష్కారం చేయాలి."

కార్మికుల విషయమై ఆదినుంచీ ప్రభుత్వం వారీ మాత్రం శ్రద్ధ వహించి, వారి సమస్యలను తగుపాటి సానుభూతితో తికించినట్లయితే కార్మికులిపుడు సమ్మెలు చేస్తారేమో అనే అనుమానానికి ఆస్పదంలేకుండా వుండేది. ఇంగ్లండు మొదలైన దేశాల్లో కార్మికులకూ ప్రభుత్వానికీ పరస్పరసహకారం వుండటంచేతనే మాంచెస్టరు మొదలైన చోట్ల వారానికి 47 గంటలు పనిచేస్తూ బ్రిటిషు కార్మికులు అత్యుత్సాహంతో ప్రభుత్వానికి యుద్ధనిర్మాణానికి తోడ్పడుతున్నారు. యుద్ధకారణంగా నైనా భారతప్రభుత్వంవారు కార్మికులపట్ల సానుభూతితో ప్రవర్తించ జూనడం సంతోషించదగిన విషయమే. దీనితో బాటు కార్మికుల క్షేమం యూనియనులను కూడా ప్రోత్సహించి, కార్మికసంస్థలీ దేశంలో సౌష్ఠవంగా పెంపొందేటందుకు ప్రభుత్వంవారుసౌకర్యాలు కలుగజేస్తారని ఆశిస్తున్నాము.

★ సమాలోచన ★

సామ్రాజ్య రక్షణ - కాంగ్రెసు రాజకీయాలు - సింధుప్రధాని, సప్రూ -

కోలవెన్ను రామకోటీశ్వరరావు

జపాను ఆకస్మికముగా 'పెరల్‌హార్బరు' పైకి వచ్చేవరకూ ప్రాచ్యరంగంలో యుద్ధం సంభవిస్తుందనే నిశ్చయం అమెరికా బ్రిటనులకు లేదు. 1940 జూన్ నెలలో ఫ్రాంసు పడిపోయినప్పుడు, ఇటలీ యుద్ధంలో ప్రవేశించింది. అప్పటికి ఇంగ్లాండుకు అమెరికా రాష్ట్రదేశాలతో స్నేహపాటు లేదు. అట్టి సందిగ్ధస్థితిలో కూడా జపాను యుద్ధమును ప్రకటించలేదు. 1941 చివరభాగంలో కొన్ని నెలలపాటు అమెరికా జపానులమధ్య రాయబారాలు జరుగుతూనే ఉన్నవి. జపానుకు కృష్టికరమైన మరతులు అమెరికావల్ల లభింపవని తెలిసిపోయిన చెంటనే, ఏమాత్రం వ్యవధిలేకుండా, జపాను అమెరికాను డీకొన్నది.

మోకను సైన్యాధికారులు ఏమరుపాటుగా ఉండిరి తను ఉద్యోగుల అశక్తతవల్లనే ఇంతటినష్టము వచ్చినదని అమెరికాలో విచారణసంఘంవారు నిర్ణయించారు. శత్రువులు 'పెరల్ హార్బరు' మీదికి వస్తున్నట్టు సమాచారము తెలిసినా, అచ్చటి సేనానాయకులు అశ్రద్ధ వహించినారట.

లక్షలకొలది జపానుసైనికులు పసిఫిక్ సముద్రప్రాంతాలను ఆక్రమించుకున్నారు. వారినౌకలూ, విమానములూ, అన్నిదేశాలలో విజృంభించినవి. తాయిలాండు, ఫిలిప్పైను దీవులు, మలయా, సురక్షితమైనస్థితిలో లేకపోబట్టి క్రమంగా లోంగిపోయినవి. బ్రిటను యుద్ధనౌకలు ప్రధానమైనవి రెంటిని జపానుకుంచివేంది ఇందువల్ల అమెరికా బ్రిటనుల బలము క్షీణించినది. ఎంత ప్రయత్నించినా వీరు కొన్నిమాసములవరకూ పసిఫిక్ సముద్రం మీద మళ్లీ తమ ఆధిపత్యమును స్థాపింపలేరు. ఈలోపుగా, పశ్చిమరంగంలో జరుగుతున్న యుద్ధవ్యవహారాలకు నష్టంకలుగకుండా, వీలయినంతవరకు ప్రాచ్యరంగ సంరక్షణకై సర్వప్రయత్నాలు చేస్తామని అమెరికా బ్రిటనుల నూహ. ఈరంగములనే చర్చలు ప్రధాని తెలిపినాడు.

సామ్రాజ్యంలో చేరిన దేశ్యేరు ప్రాంతాల సంరక్షణభారము తామే వహించవలెననే బ్రిటిషువారి రాజనీతి. స్వపరిపాలన అభివృద్ధిస్తున్నకనడా, ఆస్ట్రేలియాలు కూడా యుద్ధసమయంలో దేశసంరక్షణకై బ్రిటనుపై ఆధారపడవలసియున్నది. వారి స్వంతి సైన్యము లుండవచ్చును. కాని, ఈ సైన్యములనుకూడా అవసరమైనప్పుడు సామ్రాజ్యములోని ఇతరభాగాలకు పంపుకూ ఉండడం ఆచారమైనది. క్రిందటి సంవత్సరం గ్రీసు, క్రీటు రంగములలోనూ, ఈ సంవత్సరం లిబియా రంగంలోనూ, ఆస్ట్రేలియా న్యూజీలండు సైన్యాలు యుద్ధంచేసినవి. దీనినిబట్టి తేలినసారాంశమేమి? సామ్రాజ్యమంతా ఒక్కటే సంస్థ. దీనిపై సర్వాధికారమూ బ్రిటనుకే ఉన్నది. వలస దేశాల సలహాగాని, సహాయంగాని, బ్రిటను కోరవచ్చును. తుదినిర్ణయం మాత్రం బ్రిటనుకు వదలకతప్పదు. స్వపరిపాలనలేని మలయా బర్మా, ఇండియాల సంగతి ఇంతకంటే విచిత్రమైనది. ఈదేశాలలో సైన్యము లున్నమాట వాస్తవము కాని వాటిపైన అధికారం దేశీయుల కేమాత్రమూ లేదు. దేశీయులు సైన్యంలో చేరవచ్చును. యుద్ధకార్యాలపై మనుష్యులను సామగ్రిని సిద్ధపరచవచ్చును. అంతే. వీటిపై అధికారమంతా బ్రిటనుదే. సైన్యాలకు బలపరచడానికిగాని, వాటికి శిక్షణకొనగుటకుగాని, ఫలానారంగంలో ఆవిపని చేయవలెననిశాసించుటకుగాని, దేశీయులకు అవకాశం లేదు.

ఈ దేశాలలో స్వపరిపాలన స్థాపించి, దేశరక్షణభారం దేశీయులకు వదలినట్లయితే ప్రాచ్యరంగం ఇంత నిస్సహాయస్థితిలో ఉండేదికాదని అంతా అంగీకరిస్తున్నారు. ఇకముందు అయినా ఇట్టిప్రయత్నం జరుగుతుందనేనమ్మకం లేదు. ఆస్ట్రేలియాలోకనుపించి యుద్ధమంత్రివర్గంలో వారికి స్థానమిస్తామని చర్చలు అన్నాడు. ఆస్ట్రేలియాలోపాటు, న్యూజీలాండు, కనడా, దక్షిణాఫ్రికాకుకూడా యుద్ధమంత్రివర్గంలో పాల్గొనడానికి అవకాశము కల్పిస్తారు. ప్రాచ్యరంగ వ్యవహారాలను జాగ్రత్తగా పరిశీలించడానికై ప్రత్యేకంగా 'పసిఫిక్ కౌన్సిలు' ఉంటుంది ఇందు ఆస్ట్రేలియా న్యూజీలెండు కోరినట్లు వారి స్థానంలో నుండటానికి ఒప్పుకొన్నారు ఆస్ట్రేలియా వంటి బలపరాజ్యాల అభిప్రాయాలకు ఎంత ప్రాముఖ్యతకలదో, ఈ మార్పులను బట్టి తెలుసుకో వచ్చును. ఇట్టి విపత్సమయంలో చైనా, భారతీయ ప్రముఖులను యుద్ధ మంత్రివర్గంలో చేర్చుకుంటామని గాని, పాసిఫిక్ కౌన్సిలులో భారతీయులకు సంబంధముండునని గాని చర్చిలు చెప్పలేదు. ఆస్ట్రేలియా, న్యూజీలాండు సైన్యాలు స్వదేశ సంరక్షణకై తిరిగి రావచ్చునని చెప్పినదేగాని, ఆదేవిధంగా విదేశరంగముల నుండి భారతీయ సైన్యములు తిరిగి రాగలవని సూచించలేదు స్వపరిపాలనగల వలసరాజ్యాలకూ, స్వపరిపాలన లేని బర్మా, ఇండియాలకూ, ఎంత భేదమో ఇందువల్ల తెలుస్తున్నది. ఇట్టి భేదమును రూపుమాపి సామ్రాజ్య రక్షణలో భారతదేశ రక్షణ ఒక ప్రధానాంశంగా పరిగణింపవలసి ఉంటుంది. సామ్రాజ్యాన్ని రక్షిస్తున్నామనే భావనకాక మన దేశాన్నే రక్షించుకుంటున్నామనే ఉత్సాహం మనం కలుగగలేదు. స్వతంత్ర భారత వర్షానికి దేశరక్షణ సంబంధమైన హక్కు, బాధ్యతలు పూర్తిగా వదలిన నాడే ప్రాచ్యరంగానికి క్షేమం, ఇండియాదేశాలు నాయకత్వము వహించి జయము చేకూర్చగలవు.

కాంగ్రెసు రాజకీయాలు

వర్ధా సమావేశానంతరం నిర్మాణ కార్యక్రమాన్ని అధికోత్సాహంతో కొనసాగించవలెనే పట్టుదల దేశంలో బయలుదేరింది. రాష్ట్ర కాంగ్రెసు సంఘములు ఇందుకై పూనుకొని అన్ని ప్రాంతాలలో ప్రచారం చేస్తారని నమ్మవచ్చును. ప్రచారం కంటే కార్య నిర్వహణం ప్రధానమైనది. గ్రామములు స్వయంపోషకంగా ఉండవలెనని, యుద్ధ సమయంలో గ్రామ రక్షణకై శాంతి సైన్యాలు ఏర్పడవలెనని కాంగ్రెసు నాయకులు చెప్పుచున్నారు.

మాటలకుసరి నిర్మాణకార్యక్రమంమీద భక్తిప్రకటించే కాంగ్రెసువాదుల సంఖ్య హెచ్చు. నిరంతరమూ అందులోనే నిమగ్నులైనవారు చాలా తక్కువ. అధికంగా నిర్మాణకార్యక్రమం దేశసౌభాగ్యానికి తోడ్పడుతుందన్న సంగతి అందరూ వప్పుకుంటారు. రాజకీయం గాకూడా ప్రజలలో బలమూ, ఉత్సాహమూ, పెంపొందించగలదన్న సంగతికూడా గమనిస్తారు. కానిశాసనసభలద్వారా అధికారమును సంపాదించినప్పుడే, ఏ నిర్మాణకార్యములైనా చక్కగా కొనసాగగలవు. ధనాభావంచేతా, తగినంత అంగబలం లేకపోవడంవల్లా, సుమారు ఇరవై సంవత్సరాలనుంచీ ఈనిర్మాణకార్యం అతిమందంగా సాగుతున్నది. రాచకీయ రంగంలో ప్రత్యక్షమైన విజయంకోసం ఏ శాసనసభా ప్రవేశమో కొన్నిసంవత్సరాల పాటు కాంగ్రెసువాదులు కొనసాగించడమూ, అందులో పరాజయము కలుగగానే నిర్మాణ కార్యక్రమముపై జాలికరంగా దృష్టులు సారించడమూ, జరుగుతున్నది. రెండు కార్యవిధానాలకూ కావలసిన శక్తియుక్తులు వేర్వేరు అభిరుచులపట్టీ, అభిప్రాయాలనుపట్టీ, ఒక్కొక్కరికి ఒకవిధమైన కార్యక్రమం తగిఉంటుంది. అందులోనే వారు దీక్షగా పాల్గొనగలసుదురు. తక్కిన వాటియందు కొంత సానుభూతిమాత్రమే ఉంటుంది. కాంగ్రెసు రాచకీయాలను విజయవంతంగా చేయవలెనంటే, కాంగ్రెసువారులలో గల ఈ భిన్నప్రకృతులను గమనించి తీరవలెను. నిర్మాణకార్యములు స్వరాజ్యసంపాదనకు సోపానములవంటివి. స్వరాజ్యమును సాధించినచిన పిమ్మట కూడా వాటిని ప్రాముఖ్యంగా దృష్టిలో ఉంచుకోవలసి ఉంటుంది. కాని నిర్మాణ కార్యక్రమమే స్వరాజ్యసిద్ధికి ఏకైక సాధనమని అంగీకరించడానికి వీలులేదు.

దీనితోపాటు కేవలం రాజకీయమైన కార్యక్రమం తప్పక సాగుతూఉండవలెను. పార్లమెంటరీ విధానం నిష్ప్రయోజనమని తోసివేయడం భావ్యంకాదు. సంపూర్ణమైన అధికారమున్నా లేకపోయినా ఏదోవిధంగా శాసనసభలలో మరల ప్రవేశించవలెననే నాంక్ష ఎవరికీలేదు కాని కాంగ్రెసేతరులు అధికారంలోఉన్న రాష్ట్రశాసనసభలలోనూ ప్రజాధికారం స్థాపితంకాని కేంద్రశాసనసభలోనూ, ప్రభుత్వచర్యలను ఖండించుటకైనా కాంగ్రెసుసభ్యులు ఉండవలెను. వీరు హాజరుకావడానికి సర్వత్ర అంగీకారము కాంగ్రెసు వర్కింగుకమిటీ ఇవ్వవలెను, ఇంతేకాక, శాసనసభలద్వారా రాజ్యాధికారం వహించడంలోన్యూనతలేదు బ్రిటిషువారితో సమానం కుదిరేయోచనలు సంపూర్ణమైన అధికారం మనహస్తగతంచేసుకునిశాంతి సమయంలోనూ యుద్ధసమయంలోనూ, మన దేశానికి మనమే పరిపాలకులమై, సంరక్షకులమై, కార్యభారమును మోయవలెనని సంకల్పించవలెను. ఈ దృఢత్వము దేశంలో బాగా వ్యాపించాలి.

పసిఫిక్ యుద్ధస్థితి

న్యూజిలాండు ప్రధాని ప్రకటన

ఆస్ట్రేలియా వైఖరి విషయమై న్యూజిలాండు అభిప్రాయము

వెల్లింగ్టన్, జనవరి 31:—

పసిఫిక్ యుద్ధస్థితి ఈక్రింది విధముగా వర్ణింపవచ్చును. ఆదేవత 'ఆర్భాటము చేయుటకంటె పోరాడుచుండుటయే మేలు." అని ప్రధాని ఫ్రేజరుగారు చెప్పిరి.

బ్రిటిష్ ప్రజలు పెట్టిన వరవడిని న్యూజిలాండు అనుసరించునని ఆయన చెప్పెను.

పసిఫిక్‌లో మిత్రమండలి ప్రాంతమగు అంజాక్ ఏరియా విషయమును చర్చిలు చెప్పినమాటలు యిచ్చటి ప్రజల ఆమోదము బడసియున్నవి. మరియు 'వార్‌కౌన్సిలు' నిర్మాణము విషయమై చర్చిలు చెప్పిన మాటలుగూడ ప్రజలకు సమ్మతముగా నున్నవి. వార్‌కౌన్సిలు కార్యస్థానము వాషింగ్టనులో నుండవలెనని ప్రేజరు చెప్పినమాటను ప్రజలు సమర్థించుచున్నారు. పసిఫిక్ ప్రాంతమున బ్రిటిష్ నౌకాదళము కంటె అన్యమగు నౌకాదళము బాధ్యత వహించుస్థితి కొన్నిసంవత్సరముల క్రిందట రూపొందుగాక మనకు అండగా నుండెడిది పరస్పర విశ్వాసభావమునకు, సంపూర్ణ సహకార భావమునకు నిదర్శనము కనబడినందుకు న్యూజిలాండు సంతోషించుచున్నది.

బ్రిటిషు బ్రాడ్‌కాస్టింగు కార్పొరేషను మీద కర్టిన్ మోపిన తిప్పి కర్టిన్ మీదనే మోపబోవునని కొందరను చున్నారు. ఎందుకనగా జపానుతో యుద్ధము ప్రారంభమైనదిలగాయతు కర్టిను న్యూజిలాండు పక్షమునగూడ మాటలాడుచుండెను. కర్టిన్ మోటుగా మాట్లాడుట పరిపాటియని మరికొందరనుచున్నారు. మిత్రమండలికి సంపూర్ణముగా సహాయము చేయుచుండిన వారికే ఆపత్తు తటస్థించినప్పుడు మృదువుగామాట్లాడుట పొసగదని వారనుచున్నారు.

ఉత్కళంలో బ్లాకుఆవుటు

కటకు, జనవరి 30:—

1942 ఫిబ్రవరి 15 వ తేదీ నుంచి ఉత్కళంలో కటకు, బాలసూరు, శ్రీజగన్నాథం, గోపాలపురం భద్రపూరం బరంపురం, భద్రకు పట్టణములలో బ్లాకుఆవుటు పద్ధతి అమలులో పెట్టబడినని ఉత్కళ గెజెటులో ప్రకటించబడెను. (అ. ప్రె.)

నిర్మాణకార్యక్రమంకంటె ఇది తక్కువ కాదు. పైగా నిర్మాణకార్యాలు కొనసాగడానికి ఇది ప్రధాన మార్గము.

సింధుప్రధాని, సప్రూ

సింధు మంత్రివర్గానికీ గవర్నరుకూ మధ్య ఏర్పడిన విభేదాలు ఇంతవరకూ పరిష్కారం కాలేదు. ఇటీవల వైస్రాయి సింధులో పర్యటనం చేసినప్పుడు మంత్రులతో సంప్రదించినాడు. కాని, పర్యవసానం తృప్తికరంగా లేదు. మళ్లీ వచ్చేవారంలో సింధుప్రధాని యుద్ధసంఘ సమావేశానికై ఢిల్లీ పోయినాడు. ఈలోపుగా సప్రూగారిదగ్గ అలహాబాదులో సలహా పొందినాడు. 1935 గవర్నమెంటు ఆక్టుకు పూర్వం రౌండు టేబిలు సమావేశపు చర్చలలో సప్రూగారు ఎక్కువగా పాల్గొన్నారు. జాయంటు పార్లమెంటరీ కమిటీకి అధ్యక్షుడు లిన్‌లిత్‌గో ప్రభువు. ఆక్టుయొక్క అంతరార్థము చెప్పడానికి ఉభయులకూ హక్కు ఉన్నది. కాని ప్రస్తుత చర్చ ఆక్టులోని మాటలకు గాని, అంతరార్థానికిగాని సంబంధించినది కాదు. రాష్ట్రాలలో కాంగ్రెసుమంత్రివర్గాలు అధికారం వహించడానికి పూర్వం, వైస్రాయి చేసినఉపన్యాసమే ఇప్పుడు విచారింపతగ్గది మంత్రులకూ, గవర్నరుకూ తగాదా వచ్చినప్పుడు, గవర్నరుచర్య ఈ ఉపన్యాసంలో సూచించిన విధానానికి అనుకూలమా వ్యతిరేకమా అన్నదే ప్రశ్న. శాస్త్రకోత్యా గవర్నరుకు కొన్నిఅధికారాలు ఉన్నప్పటికీ, ఆచరణలో వాటిని వినియోగించకుండా, మంత్రివర్గానికే నిర్ణయం వదలవలెనని గాంధీగారు కోరినారు. దీనినే "పెద్దమనుష్యుల ఒడంబడిక (Gentlemen' agreement) అన్నారు. ఇటువంటి విధానానికి వైస్రాయి అంగీకరించిన పిమ్మటనే కాంగ్రెసు మంత్రులు తమ ఉద్యోగాలను స్వీకరించారు. సింధు కాంగ్రెసురాష్ట్రీకాకపోవచ్చును. అక్కడ మంత్రులు ఏమరతులనూ కోరకుండానే పదవులలో ప్రవేశించి యుండవచ్చును. కాని వైస్రాయి చేసిన వాగ్దానాలు కాంగ్రెసు, కాంగ్రెసేతర విభేదాలు లేకుండా అన్నిరాష్ట్రీయ ప్రభుత్వాలకూ వర్తించేవే. వైస్రాయి ఉపన్యాసంలోని అంశములను పరిశీలించి, సింధు గవర్నరు చర్యలు సమర్థనీయములనునా కాదా అన్న ప్రశ్నకు సప్రూగారి సమాధానము కావలసివచ్చినది. సప్రూవంటి రాజ్యాంగవేత్త, న్యాయశాస్త్ర విశారదుడు, ఇట్టిక్లిష్టమైన రాజకీయ సమస్యపై తన అభిప్రాయము తెలియబరచినప్పుడు, అటు ప్రభుత్వానికీ, ఇటు ప్రజలకూ మార్గదర్శకమని చెప్పవచ్చును.

అమెరికా అధ్యక్షుడు రూజువెల్టు షష్ట్యబ్దపూర్తి

రేడియోద్వారా ప్రజలకు విజయసందేశము

వాషింగ్టను, జనవరి 31:—

అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు రూజువెల్టుగారు నేడు తమ 60 వ జన్మదిన సందర్భమున రేడియోద్వారా యీవాళ ప్రజలందరికి తెలిసేలాగు ఒక ప్రకటన చేశారు.

"భావి ఫలితమునందు మాకు గట్టినమ్మకంవుంది. ఈ యుద్ధంలో చివరకు మాకే జయంకలుగుతుంది. అప్పుడు ప్రపంచమందంతటా శాంతియేర్పడుతుంది. ప్రపంచంలో నిరంతరాయమైన అభివృద్ధి కలుగుతూవుంటుంది. ప్రజల కందరికిని రక్షాయుస్థితి కలుగవలెననే మేము కోరుతున్నాము గాని విశ్వమానవసంఘము నిర్మూలము కావలెనని మేము కోరడంలేదు. ఇందుకు మేము చేస్తున్న ప్రయత్నము పూర్తిగా సఫలమౌతుంది."

నేడు అమెరికాదేశమందంతటా ప్రజలందరు నా జన్మదినోత్సవమును జరుపుకున్నందున నేను వీరికందరికీ కృతజ్ఞతను తెలుపుకున్నాను. ఈవుత్సవములలోవచ్చిన ధనము శిశువులలో పక్షవాతరోగమును నిర్మూలించుటకు వినియోగించబడును.

ఇప్పుడు ప్రపంచమందంతటా అతిదారుణమైన యుద్ధంజరుగుతూవుంది. సంతాపము, కష్టములు, వినాశనము, మరణములు వీటితో ప్రపంచం నిండివుంది. ఇటువంటి సమయములోకూడా మనలో చాలామందికి తమ జన్మదినోత్సవముయొక్క జననము ఉత్సవదినమునను సౌఖ్యముకలగడము సహజమే. కాని యీ సమయంలో సౌఖ్యమనే పదమును వాడుట అప్రస్తుతముకాదా? అనే భావమే నేడు ఉదయమున నా కర్తవ్యకర్తవ్యముగా కలిగింది. కాని నేటిదినము ముఖ్యంగా నేటి సాయంకాలము నా కర్తవ్యకర్తవ్యమైన నమ్మకమును మళ్లీ కలుగజేసింది. ఇటువంటి సమయంలో కూడా ప్రపంచంలో అత్యధిక సంఖ్యగల దేశాలలో కోట్లకొలది ప్రజలకు నమ్మకము, భగవద్భక్తి, ఆశ, పరోపకారబుద్ధి మొదలైన వివున్నవన్న విషయము నాకు నిర్ధారణగా తెలిసివుండడంవల్లనే నా కిటువంటి గట్టినమ్మకము నేడు మళ్లీ కలిగింది.

నిరంకుశ పరిపాలనాపద్ధతి ననుసరిస్తూవున్న మన శత్రువుల దేశాలలో డిక్టేటరుకే అన్ని అధికారాలూవున్నాయి. అతని ఆజ్ఞప్రకారమే అన్ని పనులు జరుగుతాయి. యీ నిఫారములను ధరించిన అతని అనుచరులు అతని ఆజ్ఞలను నెరవేరుస్తూవుంటారు. నిరంకుశుడయిన డిక్టేటరు నిర్బంధంవల్లనుఅతని చర్యలవల్ల ప్రజలలో కలిగిన అధిక భీతివల్లనువారు అతని ఆజ్ఞలనువిధి లేక నెరవేరుస్తూవుంటారు. ఈ డిక్టేటరులదృష్టిలో ప్రజలందరు బానిసలే. ఫిరంగినుండ్లకు ఆహారము కావలసిన వారేకాని తమవంటి మనుష్యులుకానేకారు.

శిశువులలో పక్షవాత వ్యాధిని నిర్మూలించుటకు జరుగుచూవున్న ప్రయత్నముల వల్ల మంచిఫలితములు కలుగుతూవున్నాయి ప్రజాప్రభుత్వపద్ధతి నవలంబించిన దేశాలలో ప్రజలు పాలకులనిర్బంధంవల్ల గాక మనఃపూర్వకంగానే అన్నిపనులను చేస్తూవుంటారు, ఇది చాలా శ్రేష్ఠమైనది. దీనివల్ల నుంచి ఫలితములు కలుగుతాయి. అనే విషయము శిశువులలో పక్షవాత వ్యాధిని నిర్మూలించుటకు జరుగుతూవున్న ప్రయత్నముల నుంచి ఫలితములు కలుగుతూవుండడం వల్ల బాగా నిర్ధారణం అయింది.

భావికాలం మన చిన్నబిడ్డలకు సంబంధించినది. ఆకాలం ప్రస్తుత కాలంకంటె చాలాశ్రేష్ఠమైనదగ వుండుటకే యిప్పుడు మనమందరము మనజీవితములను వినియోగిస్తున్నాము, పోరాడుతున్నాము. అవసరమైతే ప్రాణములనర్పించుటకుకూడా సిద్ధంగావున్నాము

ఈ యుద్ధసమయంలోకూడా క్రైస్తవ మతమునకును, ప్రజాప్రభుత్వ సిద్ధాంతమునకును సంబంధించిన ప్రాచీనభావములయందు నమ్మకముగల అన్నిదేశాల వారు [illegible] రిపబ్లికులు ఫిరంగులు బాంబులు మొదలైన సాధనాలతో సంబంధం సంఘమునకు సేవచేస్తూ [illegible]

ఇప్పుడు అతిదారుణమైన యుద్ధము జరుగుతూవున్నప్పటికి అమెరికాదేశంలోని ప్రజలందరు చిన్నబిడ్డల ఆరోగ్యాభివృద్ధికోసం పనిచేయడంలో కొంతకాలమును వినియోగించగలుగుతున్నారన్న విషయములను మన శత్రువులు తెలుసుకొనుటకు మన మనకాళమును కలిగించినయెడల వారికి చాలా ఆశ్చర్యము కలుగక మానదు.

శత్రువులదేశాలలోని నిరంకుశులకు యీరీతిగా ప్రజలకు సహాయము చేయుటకు వారికి తీరుబడిగానియిష్టముగానివుండదు. వారికిటువంటి సద్భావములు కలుగనే కలగవు. ప్రజాప్రభుత్వపద్ధతి వారికి నచ్చదు. బలహీనులు రోగులు మొదలైన వారి మధ్యలో వారికి శేషమైనా కనికరము కలగదు.

ఈ సంవత్సరము నా జన్మదినోత్సవ సందర్భమున లభించిన దినములలో కొంతభాగం, సైనికుల నావికుల బిడ్డలలో పక్షవాత వ్యాధి గలవారి నిమిత్తము ప్రత్యేకముగా వ్యయపరచబడును.

జనరల్ మాకార్థరు సందేశము

వాషింగటన్, జనవరి 30:—

ఫిలిప్పైను దీవులను రక్షించుచున్న జనరల్ మాకార్థరుగారు నేడు (శుక్రవారము) ప్రెసిడెంటురూజువెల్టుకు ఈక్రిందిసందేశ మంపిరి: నేడు, జనవరి 30 తేదీన మీరు మీ జన్మదినోత్సవము జరుపుకొనుసమయమున, భగవంతుడు మీకు దీర్ఘాయురారోగ్యైశ్వర్యములు ప్రసాదించుగాక యని బటాను, కొరెగిడారు యుద్ధభూములలో యుద్ధము చేయుచున్న సైనికులందరు ప్రార్థించుచున్నారు.

బర్మానుండి వచ్చినవారు 10500 మంది

చిటగాంగు వృత్తాంతం

చిటగాంగు, జనవరి 30:—

రంగూనుపై డిశెంబరు 23 న విమానదాడి జరిగినప్పటినుండియు బర్మానుంచి అప్పుడప్పుడు వచ్చిన ఓడలలోను, నడిచియు యిక్కడ చేరినవారి సంఖ్య 10500 అని తెలియుచున్నది. ఇతర రాష్ట్రాలవారు మండలములవారు యిక్కడ చేరగానే రైళ్లు పట్టకుండా స్వస్థలములకు పోయిరి.

రంగూనులో విమానదాడి హెచ్చరిక

రంగూను, జనవరి 31:—

రంగూనులో నేడుదయం 1½ గంటలసేపు విమానదాడి హెచ్చరిక అమలులోనుండెను. కాని శత్రువిమానములు వచ్చినట్లులేదు.

రష్యా యుద్ధం

మాస్కో, జనవరి 31:—

శుక్రవారంరాత్రిఅంతయు జర్మనులతో పోరాటము జరిగెనని రష్యాను ప్రకటనలో కలదు.

సిడ్నీ, జనవరి 31:—

ఆస్ట్రేలియా ప్రతినిధికి బ్రిటిషు యుద్ధమంత్రి వర్గంలో స్థాన మియ్యవలెనను కోరిక విషయమై బ్రిటనుతో ఆస్ట్రేలియా ఉత్తర ప్రత్యుత్తరము లింకను ముగియలేదు.

పసిఫిక్ యుద్ధనిర్వహణ సంఘమునకు కేవలము సలహాలిచ్చు అధికారము కాక ఉత్తరవు లిచ్చు అధికారము కూడ ఉండవలెననట ఆస్

లిబియా యుద్ధం

బెంఘాజీపద్ద ఇండియను సేనల ఉపసంహారణ

గాలిదుమారములవల్ల విమానచర్యలకు ఆటంకం

కయిరో, జనవరి 30:—

మధ్యప్రాచ్య బ్రిటిషుసైన్యాధికారులిట్లు ఇవాళ ప్రకటించిరి:—

"జనవరి 28 న దక్షిణమునుండి బెంఘాజీపైకి నడచిన శత్రుబలమునందు టాంకులుగల రెండు బలిష్టమైన వాహిని లుండినట్లు ఇప్పుడు తెలియుచున్నది. మనకంటె చాలా ఎక్కువ బలమును ఈప్రాంతమున వినియోగించి శత్రువు ముందుకు తోసుకొని వెళ్లెను. ధయిర్యముతో, పట్టుదలతో మన 7వ ఇండియను కాల్బలబ్రిగేడు పృష్ఠరక్షకపోరాటం జరుపుచుండినా, వెనకకు తగ్గవలసివచ్చెను.

ఇంతలో, దిబ్బకు తూర్పుగా జనవరి 28 న రెగిమా ఘనుడైన ఇంకా బలిష్టమైన శత్రుబలముకూడ తోసుకొనివచ్చి, సీకటిపడునప్పటికి బెంఘాజీ ఉత్తరమున కోస్తాతప్పాలో స్థిరపడినది. రెండువైపులనుండి ఎక్కువబలంగల శత్రుసేనలు ఏకలక్ష్యంగా దాడులు జరుపుటవల్ల, మనసేనలను మరికొంత వెనకకు ఉపసంహరింపక తప్పనిదికాదు. బెంఘాజీనిన్నీ వెలుపల నుండి రక్షించుచుండిన బలగము ఇండియను డివిజను ఇప్పుడు ఆ పట్టణానికి ఈశాన్యంగా ఉపసంహరించబడెను.

మూసూసుప్రాంతమున పిట్టమైన శత్రుబలము టాంకులతోసహా ఇంకానలిచియున్నది. ఈశాన్యంగా గస్తీతిరుగుచుండిన శత్రుదళములు మనగస్తీ దళాలతో తలపడగా ఉపసంహరించెను. మనసేనలకు ఫైటర్లు రక్షణ జయప్రదంగా ఇచ్చుచుండెను."

బెంఘాజీలో ఇంకా కొందరు మిత్రమండలి సైనికులు ఉండవచ్చును. నావలు అందుబాటయితే తప్పించుకొనవచ్చును. అని లండను అధికారబృందములు తెలిపిరి. బెంఘాజీ పట్టుకొన్న సంగతిని మరొకసారి జర్మను ప్రకటన తెలిపినది.

విమాన చర్యలు

మధ్యప్రాచ్య విమానశాఖవారిట్లు ప్రకటించిరి:—

పడమటి సైనికశాలలో గురువారంనాడు ఇసుకరుమారాలు రేకటవల్ల విమానచర్యలు చాలావరకు తగ్గించవలసివచ్చెను. అయినను, యుద్ధప్రాంతమునందు మెట్టసేనలపైన ఫైటరు విమానాలు కాపలాగా పనిచేయుచునేయుండెను. ట్రిపాలీ తూర్పున శత్రులారీలపైన సైన్యభవనములపైన బాంబుల్లు దెబ్బతీసినవి. అనేక బాంబులను సూటిగా తగిలించి, మంచి ఫలితములను సాధించినవి.

నిన్న, ముందురాత్రి శత్రువిమానములు మాల్టాపై అనేకదాడులు జరిపినవి. కొంతనష్టం కలిగినది. బుధవారంనాడు మాల్టాలోని విమానఘ్న శతఘ్నులు ఒక శత్రుబాంబరును కూల్చినవని తెలిసినది. మన విమానమొకటి కనిపించుటలేదు.

అనలిస్టు వ్యాఖ్య

లండన్, జనవరి 30:—

లిబియా యుద్ధం గురించి అనలిస్టు ఇట్లు వ్యాఖ్య చేయుచున్నాడు:—

జర్మను ఇటాలియను అధికార ప్రకటనలబట్టి బెంఘాజీలో వారు ఎక్కువ మంది ఖైదీలను గాని, సామగ్రినిగాని పట్టుకొనలేదని స్పష్టమగుచున్నది. బెంఘాజీకి అవ్వాదనగ నుండిన బ్రిటిషు బలములు ఇప్పుడు కోస్తా రస్తామార్గాన ఈశాన్యంగా ఉపసంహరింపబడినట్లున్నది. శత్రువు కూడా వాతావరణస్థితి తమ చర్యలకు ఆటంకం గలిగించుచున్నట్లు కనుగుట గమనింపదగినది. కాని వారికి నిస్సంశయమైన విజయం కలిగింది. అయినను బలిష్టమైన బ్రిటిషుబలములు వారు తూర్పుగా ముందుకు సాగుటకు అడ్డుపెట్టుచున్నవి. అయినను గోమెల్ సేనాని పురోగమనము బ్రిటిషు ఏర్పాట్లను ఆలోచనలను తబ్బిబ్బు చేయుటకు జరుపబడిన బలులు పోటుగాక, అక్షసువారు మధ్యధరా సముద్రమును దాటించగలిగిన అన్ని బలములతో పెద్దయెత్తున క్రమపద్ధతిగా జరుగుచున్న విజృంభణ యని నానాటికి మరింత స్పష్టమగుచున్నది. చర్చిలుగారన్నట్లు పైరినేకా ఆరనిపుండు అని శత్రువు గ్రహించవచ్చును.

డ్డలు లివర్ పిల్స్ వ్యాధు
యూ 'లివర్ క్యూరా' తప్ప మరొకటి వాడకండి. లేదని, నుద్ర
యున్నాను. వారం
క్యుగారి 'లివర్
...ను,

బర్మా యుద్ధము

మాల్మీను తూర్పున, దక్షిణమున పోరాటము

రంగూనుపై విమానదాడులు లేవు

బొంబాయి, జనవరి 30:—

ఇప్పుడు యుద్ధము మాల్మీనుకుతూర్పుగా వ్యాపించినదనియు, గతరాత్రి తెలిసినట్లు మాల్మీను దక్షిణదిక్కున గూడ పోరాటము సాగుచున్నదనియు సైనికాధికారులు ప్రకటించిరి. అని రంగూను రేడియోవార్త తెలుపుచున్నది. స్థితిగతులు మనకుమించిపోలేదు. మన సైనికులు ఉత్సాహముగా నున్నారు. అని ప్రకటన తెలుపుచున్నది.

నేటిదినము రంగూనులో శాంతముగా జరిగిపోయెను. నేడు మన విమానములు శత్రుదేశములలోదాడులు గావించెనని విమానశాఖవారి ప్రకటన తెలుపుచున్నది. ఈవిమానములలో నొకటి తిరిగి రాలేదు. మరే విశేషములు లేవు.

నేటి వేకువజామున రంగూనులో కొద్దికాలము విమానదాడిహెచ్చరికజరిగెను కాని బాంబులేమియు పటలేదు, అని నేటిసాయంకాలము సివిల్ డిఫెన్సుశాఖవారు ప్రకటించుచున్నారు. నిన్న మొన్న శత్రువులు దాడులు గావించినప్పుడు ప్రజల ఆస్తికిగాని, ప్రాణములకుగాని నష్టము కలుగలేదని గూడ ప్రకటన తెలుపుచున్నది.

ఇన్‌సీను జిల్లాలో రెండు శత్రువిమానములు కూలుట

బొంబాయి, జనవరి 30:—

ఇన్‌సీను జిల్లాలో కూలిన రెండు శత్రువిమానములు కనబడెనని అచ్చటి నుండి వచ్చిన వార్తల వలన తెలియుచున్నది. జనవరి 23 24 తేదీలలో జరిగిన విమాన దాడులలో నవి కూలెనని తలచుచున్నారు. వీనిలో నొకటి కూలిపోయెను. ఒకటి రైల్వేస్టేషనుమీద పరిపాటులో దిగవలసివచ్చెను. రెండవ విమానమును నడుపువాడు బ్రతికియుండెను. ఆతడు ఖైదుచేసిరి. అని రంగూనురేడియో తెలుపుచున్నది.

జపాను వైమానికుని కాల్చివంపుట

రంగూను, జనవరి 30:—

పెరూదగ్గర దిగవలసివచ్చిన ఒక జపానీసువైమానికుడు కొంతకాలమువరకు తప్పించుకొని తిరుగుచుండెను. కాని తరువాత అతడు పోలీసుశాఖాధికారికి కనబడెను. లొంగిపోవలసినదని పోలీసు శాఖాధికారి ఉత్తరువుచేసెను. తన్ను అరెస్టుచేయుటకు వచ్చినవారిమీద అతడుతుపాకికాల్చి యిద్దరు గ్రామస్థులను గాయపరిచెను. ఆత్మరక్షణకై పోలీసు శాఖాధికారి కాల్చి జపానీసు వైమానికుని చంపివేసెను. వైమానికుని వద్దనున్న డయరీలో ఈ క్రింది మాటలుండెను:-(1) ఇచ్చటి గ్రామస్థులు చాలాసులభముగా నున్నట్లు నేను కనుగొంటిని" ఈ ప్రాంతమునందలి గ్రామస్థులు సుఖముగా నున్నసంగతి అతనికి ఆశ్చర్యము కలిగించినట్లు కనబడుచున్నది. (ఆ. ప్రె.)

ఫిలిప్పైనులలో యుద్ధము

లూజాను ద్వీపమునకు క్రొత్త జపానుసేనలు

భారీ ఎత్తుమీద పోటుగావించుటకు సన్నాహములు

వాషింగ్టను, జనవరి 30:—

లూజానునందలి బటాను రంగమునకు క్రొత్త జపానీసు సైనికులు వచ్చినట్లు నేడు (శుక్రవారము) యుద్ధశాఖవారు ప్రకటించుచున్నారు. జపాను సైనికపంక్తికి వెనుకవైపున జరుగుచున్న సంచలనము బట్టిచూడ భారీ ఎత్తుమీద మరల పోటు ప్రారంభించుటకు జపానువారు సన్నాహములు గావించుచున్నట్లు కనబడుచున్నది.

జనరల్ మాకార్థరుకు జపానువారి శ్రేయోభిలాషి

వాషింగ్టను, జనవరి 30:—

"అమెరికావారికి అనవసరమగు రక్షపాతము జరుగకుండ" లొంగిపోవలసివచ్చినదని ఫిలిప్పైనులయందలి జపానీసు సర్వసేనాధిపతి జనవరి 10 తేదీన కోరియుండెనని నేటి (శుక్రవారము) యుద్ధశాఖవారి ప్రకటన తెలుపుచున్నది. ఈ కోర్కెను జనరల్ మాకార్థరు నిరాకరించెను. జపానువారు అమెరికాసైనికులమధ్య పడవేసిన కరపత్రములలో జపానువారు మాకార్థరును దేశద్రోహి అని పిలిచిరి. 'మీ ప్రతిష్ఠ, గౌరవము జపాను పోకుండనున్నది' అని కరపత్రములు జపానువారు పంచిరి. జపానువారికోర్కె విమర్శనాత్మకశాఖవారు ఈ క్రింది సంగతులు తెలిపిరి:—

మాకార్థరు లొంగిపోవలె నని కరపత్రముల ద్వారా కోరిరి.

డచ్ ప్రతాపము

54 జపానునావల విధ్వంసము

బాలికపాపను వీధులలో పోరాటము

బటేవియా, జనవరి 30:—

జపానుతో యుద్ధము ప్రారంభమైనప్పటి నుండియు, ఇంతవరకు డచ్ యుద్ధనౌకలు విమానములు కలసి ముంచినట్టియు పూర్తిగా పాడుచేసినట్టియు జపానునావల సంఖ్య 54 అవగా సగటున రోజుకు ఒక్కొక్క జపానునావ. ఈ 54 లో కొన్ని యుద్ధనౌకలు.

బోర్నియో

బోర్నియో తూర్పు కోస్తాలో జపానువారాక్రమించిన బాలిక్ పాపన్ పట్టణములో వీధులలో ఇంకను జపానువారికి డచ్‌వారికి పోరాటము జరుగుచున్నది.

బోర్నియో పడమటికోస్తాలో పాంటియానాక్ రేవు పట్టణమున కుపద్రవము వాటిల్లినదో లేదో వార్తలు వచ్చుటలేదు.

సెలిబిస్

సెలిబిస్‌దీవి పుత్తర అగ్రమునమున్న మినహాస్సాలో డచ్‌వారి దొంగదేబులు సైనికదళములు జపానుసేనకు వారిని కలిగించుచున్నట్లు వార్తలువచ్చినవి. పడమటికోస్తాలో కెండారీలో పోరాటమునుగురించి క్రొత్తగా ఏమియు తెలియలేదు.

పనికిరాని జపాను నోట్లు

జపాను పరిపాలనా విధానమును డచ్ ప్రకటన ఇట్లు వర్ణించుచున్నది:—

"బాలిక్ పాపనులో జపానుసైనికులు దినవారీసెల్లను పట్టుకొనుచున్నారు. ఆహారపదార్థములను, సైకిళ్లను, వస్త్రపాత్రలను గూడ ప్రజలదగ్గరనుండి దోచుకొన్నట్లు చున్నారు. అధవా డబ్బిచ్చికొన్నను వారిచ్చునది జపాను నోట్లు. జపాన సార్వభౌమునిముద్ర వాటిమీద లేదు. అవి సాధారణ బ్యాంకునోట్లతో సమానము. ఆ నోటుమీద తెలిపియున్న మొత్తమును జపానువారు చెల్లింతురని ఆనోటుపైవ్రాసియున్నది కాగితపుముక్కకన్న దానికి ఎక్కువ విలువ లేదు."

జపాను విమానదాడులు

జపాను విమానములు డచ్‌యీస్టిండీసు దీవులమీద సంచారము చేయుచున్నవి. అచ్చటచ్చటమాత్రమే బాంబులు వేసెను. డచ్ రక్షణసన్నాహములను పరిశీలించుటే వీటి ముఖ్యోద్దేశమైయుండును.

ప్రయాణీకులవిమానమునుకూల్చుట

మినహాస్సాలో ఒక పరాచ్చుమీదనుండి బయలుదేరు డచ్ ప్రయాణీక విమానమును పడగొట్టినమరఫిరంగులతో 5 గురిని చంపెను. ఈ విమానము నీటిమీదనుండియు నేలమీద నుండియుగూడ బయలుదేరుసమర్థత కలది.

అంబోయ్‌దీవి కపాయం

బటేవియా, జనవరి 31:—

డచ్ ఈస్టిండీసు దీవులలో ఒకటగు అంబోను దీవిలో దిగుటకు నేడు జపానుసేన ప్రయత్నము చేయునని ఆస్ట్రేలియా విమాన మంత్రి డ్రేక్‌ఫోర్డుగారూహించుచున్నారు. ఈ దీవిదగ్గర జపానునావల సమూహము ఒక ఆస్ట్రేలియను విమానమునకు కనుపించినది. సేనను దింపుట కుపక్రమణికగా శత్రువు అంబోనా విమానాశ్రయముపైనే దుదయం తీవ్రమగు విమానదాడిజరిపెను.

ఈ కరపత్రములలో జపానీసుదండు సేనాధిపతి సంతకమున్నది. జపానుసేనాని 14వసేనాధిపతియగు లెఫ్టినెంటుజనరలు మసహారు హోమా యని తరువాత తెలిసెను. "మీరు ఓడిపోవురోజు దగ్గరకువచ్చినది. ఇదివరకే మీరు మీ భోజనసామగ్రిని సగమువరకు తగ్గించుకొంటిరి. యుద్ధనిరామయమునకై మీరు రాయబారవర్గము పంపవలసినది. మీరువివేకముగా ప్రవర్తించి, మీ సైనికుల ప్రాణములు రక్షింతురుగాక.!" అని కరపత్రములలో కలదు.

ఇప్పుడు గూడ జపాను విమానము లిట్టి కరపత్రములను పడవేయుచున్నవి. మందమతియగు జనరల్ మాకార్థరు మా సూచనలకు నిరాకరించెను. మీరు మాకు లొంగిపోవలసినది.' అని ఫిలిప్పైనులయందలి జపానీసు సర్వసేనాధిపతి జనవరి 10 తేదీన కోరియుండెనని నేటి (శుక్రవారము) యుద్ధశాఖవారి ప్రకటన తెలుపుచున్నది. ఈ కోర్కెను జనరల్ మాకార్థరు నిరాకరించెను. జపానువారు అమెరికాసైనికులమధ్య పడవేసిన కరపత్రములలో జపానువారు మాకార్థరును దేశద్రోహి. 'మీ ప్రతిష్ఠ, గౌరవము జపాను పోకుండనున్నది' అని కరపత్రములు జపానువారు పంచిరి. జపానువారికోర్కె విమర్శనాత్మకశాఖవారు ఈ క్రింది సంగతులు తెలిపిరి:—

మాకార్థరు లొంగిపోవలె నని కరపత్రముల ద్వారా కోరిరి.

రష్యా యుద్ధం

—(1)—

రష్యాలో క్రొత్తస్థలాక్రమణ

సోవియటు సేనల విజయములు

ఖార్కావును వదలి నీప్రోపెట్రావుస్కుకు వెళ్లుచున్నారా?

మాస్కో, జనవరి 30:—

సోవియటు రాత్రిప్రకటన ఇట్లు తెలిపినది:—

"జనవరి 30 న మా సేనలు శత్రువుతో పోరాటం సాగించి, ముందుకు సాగి, అనేక జనావాసములను ఆక్రమించినవి. జనవరి 29 న 18 జర్మను విమానములు కూల్చబడినవి. మాకు నాలుగు విమానాలు నష్టమైనవి."

29 రాత్రి కూడ సోవియటు సేనలు జర్మను ఫాసిస్టు సైనికులపై పోటు సాగించినట్లు మిట్ట మధ్యాహ్న ప్రకటన తెలిపినది.

లూజావాయాలో చిక్కిన సామగ్రి

సోవియటు సేనలు దక్షిణ, నైరృతిరంగములందు ఇంకా ముందుకు సాగుచున్నవని ప్రవ్దా పత్రిక తెలుపుచున్నది. లూజవాయాలో ఎర్రసైనికులు పట్టుకొన్నసామగ్రి లెక్క పూర్తికాలేదుగాని 3 వేల లారీలు, 21 ఫిరంగులు 50 కందకఫిరంగులు, 100 మరఫిరంగు లున్నట్లు ఇప్పటికి తెలిసినది.

అనలిస్టు వ్యాఖ్య

లండన్, జనవరి 30:—

రష్యా యుద్ధక్రమంగురించి అనలిస్టు ఇట్లు వ్యాఖ్యచేయుచున్నాడు:—

నైరృతిరంగమున మరికొన్ని అద్భుతజయములు పొందినట్లు రష్యానుండి వార్త వచ్చినది. నీపరునదికి 50 మైళ్లదూరానికి మూర్ఖులు టిమొషెంకోబలములు చేరినవి. యుక్రేనులో గొప్పపారిశ్రామికస్థావరమైన ఖార్కావును వదలివేసి డాన్‌బేసినకు తమ పరిధులను తెప్పించుకొనుటకు ముఖ్యసైలజంక్షనుఅయిన నీప్రోపెట్రావుస్కుపై జరుగుతీగా, దబ్బతీయవలెనని టిమొషెంకో ఆలోచించువట్లున్నది. జర్మను విమానములను యెక్కువగా బలిగొన్నట్లు సోవియటువారు తెలుపుటబట్టి, వాతావరణము బాగయినట్లును, విమానచర్యలు సాధ్యమగుచున్న వనినీ తెలియగలదు. యిప్పుడు ఖార్కావు, ఓరెలు, బ్రియాంస్కు, వెలికియోలూకి అను నాలుగు పెద్దపట్టణములకు ఉపద్రవం సమీపించినది. ఏ పట్టణం ముందు సోవియటుహస్తగతమగునో.

ఆంగ్లో సోవియట్ ఇరాక్ ఒడంబడిక

సంతక మగుట

అట్లాంటికు ఛార్టరు అనుసరించిన మరతులు

లండను, జనవరి 31:—

మిత్రత్వంతోనుండటానికి ఆంగ్లో సోవియటు పెర్షియను ఒడంబడికయొకటి గురువారంనాడు టెహరానులో సంతకం గావింపబడెనని లండనులో ప్రకటింపబడెను.

ఇరాను దేశస్వాతంత్ర్యానికి, ప్రభుత్వాధికారానికి యేవిధమైనభంగం కలిగించకుండుటకు మిత్రదేశాలు టెహరాను ఒడంబడిక మొదటిమరతు ప్రకారం అంగీకరించెను. 3వ మరతు ప్రకారము ఇరాను వేళంమీద మరేదేశమైననూ దౌర్జన్యం పూనినయెడల ఇరానును రక్షించటానికి మిత్రదేశాలు అంగీకరించెను.

ఈఒడంబడిక మరతులు అట్లాంటికు ఛార్టరు అనుసరించి నిర్ణయింపబడినట్లు తెలుపబడుచున్నది.

రెండో మరతు ఇరానురాజు షా ఇష్టానుసారికిని, మిత్రదేశాలవారికిని స్నేహసంబంధాలు స్థాపించుచున్నది. ఇరానులో మిత్రదేశాలు పెట్టుసైన్యాలు విమానసాధనాలు ఉంచవచ్చునని 4వ మరతు తెలుపుచున్నది.

యుద్ధానంతరం 6 నెలల తరువాత అందిన దేశాల సైన్యాలు ఇరానునుండి ఉపసంహరింపబడవలెనని 5 వ మరతు విధించే తమ మిత్రసేనలు ఇరాను నుండి ఉపసంహరణలలో నిర్ణయమగు తేదీవరకు యీ (స్వ. వి.) అమలులో నుండును.

ఇరాను రసకయ్యగారు

కాకినాడ, జనవరి 29:—

ఖాట్కిండలో మోటారుకార్యాలయ డీలరు ప్రవ్వాట్ల కనకయ్యగారు నిన్నటిరోజు చేసిధర్మము నొందిరి. (స్వ వి.)

సింగపూరుకు 18 మైళ్లు

జపానుసేన విడిసియున్నస్థలము

సింగపూరు పట్టుకొనుట తేలికకాదు

సెడానుకు ప్రాంతమున తీవ్రయుద్ధము

లండన్, జనవరి 30:—

అన్నాలిస్టు మలయా యుద్ధస్థితిగతులను ఇట్లు వర్ణించుచున్నాడు:—

"మలయా దక్షిణ అగ్రమునకును, సింగపూరుకును గల వంతెన మార్గమునకు జపానుసేన ఇప్పుడు 18 మైళ్ల దూరములో నున్నది త్వరలో సింగపూరు దుర్గశ్రేణులపై పెద్ద ఫిరంగులు గురిపెట్టి కాల్చగలుగునంత దూరమునకు రాగలదు. జపానుసేనకు సంఖ్యాధిక్యత యున్నది కాని సింగపూరు దుర్గములను కూలగొట్టుటకు కావలసినన్ని ఫిరంగులు ఈసేనకు ఉన్నవనుట సందేహము. కాని నేటికాలపు యుద్ధములో ఫిరంగులకుబరువు, నూటిగాదిగి బాంబులు వేయు విమానములనే ఎక్కువగా ఉపయోగించుచున్నారు జపానుగూడ ఆ పనియే చేయవచ్చును. దూరమునుండి ప్రయోగించు ఫిరంగిగుండ్లకన్న పైకెగిరి వేయు బాంబులే ఎక్కువపని చేయును.

సింగపూరుకు హాంకాంగుకుకల భేదము

సింగపూరు హాంకాంగువలె శత్రువశము కాదు. రెంటికిమధ్య ఎంతో తారతమ్యమున్నది. హాంకాంగులో సఫలమైన జపాను తంత్రము సింగపూరులో పనికిరాదు.

శత్రువు వున్నచోటు

సింగపూరు, జనవరి 30:—

తూర్పుపడమర కోస్తా ప్రాంతములకు మధ్యనున్న ప్రదేశంలో శత్రువు కులాయిలో నున్నాడనియు అది సింగపూరుకు 18 మైళ్లదూరమనియు, తూర్పుకోస్తాలో శత్రువు సింగపూరుకు 45 మైళ్ల దూరములో నున్నాడనియు, పడమటి కోస్తాలో 26 మైళ్లదూరమున నున్నాడనియు లండనులో ప్రభుత్వాధికారులు తెలుపుచున్నారు.

ఎంత జపానుసేన ఉన్నది?

"మలయాలో ఇప్పుడు 6 జపాను డివిజనులు అనగా లక్ష మంది జపాను సైనికులున్నారు. ఫిలిప్పైన్సులో 4 సైనిక డివిజనులు, బోర్నియోలో 2 డివిజనులు న్యూగినీలో ఒక డివిజను జపానుకు ఉన్నవి." అని ఈఅధికారులు లెక్కవేసిరి.

బ్రిటిషు ప్రకటన

బ్రిటిషు ప్రకటనలో ఇట్లుకలదు:—

మధ్యప్రదేశములో శత్రువు కులాయివరకు ముందుకు వచ్చెను. పెడెనాక్ ప్రాంతములో తీవ్రముగా యుద్ధము జరిగెను.

తూర్పుకోస్తాలో చెప్పదగిన మార్పేమియు లేదు.

పడమటి కోస్తాలో పాంటియర్ బేసార్ ప్రదేశములో కొంత పోరాటము జరిగినది బాటుపహాట్‌లో ఒంటరిగా చిక్కినవెయ్యిమంది బ్రిటిషుపక్ష సైనికులు అచ్చటినుండి బయటపడి ప్రధాన సేనను చేరుకొనిరి.

సింగపూరుపై శత్రువిమానములు

గత 24 గంటలలో సింగపూరుపైన శత్రువిమాన సంరంభము హెచ్చినది. కొంత నష్టము కలిగినది. మూ విమాన విధ్వంసక ఫిరంగులు నిన్న రెండు విమానములను పడగొట్టెను నేడుదయం ఒక శత్రువిమానము కూలెను. మరికొన్ని బాగాదెబ్బ తినియుండును. ఒక్క

మిత్రదేశాలు కోరనట్లు తెలుపబడెను.

ఇరాను స్వాతంత్ర్యం రక్షింపబడెను

ప్రవ్దా పత్రిక విమర్శ

మాస్కో, జనవరి 31:—

ఆంగ్లో సోవియటు ఇరాను ఒడంబడిక సంతకమగుట గూర్చి ప్రవ్దా అనే రష్యా వార్తాపత్రిక విమర్శిస్తూ యీ విధంగా అభిప్రాయం తెలిపెను.

జర్మనీతో జరుగుచున్న యుద్ధావసరంకొద్దియు, యీ మూడుదేశాల క్షేమమును ప్రవర్తించియు ఈ ఒడంబడిక చేసుకొనబడెను. ఇరానుదేశ సంపదచేతను, ఆ దేశం యుండే చుట్టుపాముఖ్యముచేతను ఆకర్షింపబడిన హిట్లరు ఇరానుదేశాన్ని వశపరచుకొని అక్కడి రష్యా, బ్రిటనులమీద దెబ్బతీయగలిగి స్థావరాలను ఏర్పరుచుకొనేందుకు సమంగా ప్రయత్నించెను. రష్యాలోగల బాకు పెట్రోలు స్థలాలకును, ఇండియా మీదుగా ఇరాను సమీపంగానున్న కారణమున బయటనుండి యీ దేశంమీద దృష్టిసారించెను.

కొత్త ఒడంబడికవల్ల రష్యా, బ్రిటను ఇరాను దేశస్వాతంత్ర్యమును ఇరానుకు స్వాతంత్ర్యమును ...ను.

KAVIN Branch

ఆస్ట్రేలియా పై దండయాత్ర కవకా...

ఆస్ట్రేలియా ప్రభుత్వాభిప్రాయ...

బ్రిటిషుప్రభుత్వప్రత్యుత్తరమును పరిశీలించు...

బ్రిటను ఆస్ట్రేలియాకోరికలను మన్నించు నని బ్రిటిషుపత్రిక...

యుద్ధమంత్రివర్గ సమావేశం

మెల్బోర్న్, జనవరి 30:—

ఆస్ట్రేలియా కెనడా మొదలగు బ్రిటిషు సామ్రాజ్య అధినివేశదేశముల ప్రతినిధులకు ఆయా దేశపు యుద్ధమంత్రివర్గములో ప్రాతినిధ్యముండవలెనని తాను తెలిపిన కోరికను, పసిఫికు యుద్ధమును (అనగా జపానుతో యుద్ధమును) నిర్వహించు విధమును నిర్ణయించుటకుగాను బ్రిటను ఆస్ట్రేలియా అమెరికా న్యూజీలాండు మొదలగు దేశముల ప్రతినిధులు గల పసిఫికు యుద్ధసంఘములో ఆస్ట్రేలియా తరపున ఎందరు ప్రతినిధులుండవలెను, ఎంత అధికారము ఆ సంఘమున కుండవలెను, అనువిషయమున తాను తెలిపిన కోరికలకును, బ్రిటిషు ప్రభుత్వము దగ్గరనుండి వచ్చిన ప్రత్యుత్తరమును ఆస్ట్రేలియా యుద్ధమంత్రివర్గము నేడు చర్చింపనున్నది.

సలహాసంఘ సమావేశం

యుద్ధమంత్రివర్గమునకు సలహాలిచ్చు యుద్ధసలహాసంఘము గూడ ఇందు కొరకే నేడు సమావేశమగుచున్నది. ఈ సలహాసంఘంలో మంత్రివర్గమునకు ప్రతికూలమగు పార్టీవారి ప్రతినిధులు కూడకలరు ఆ ప్రతికూలపార్టీకి సంబంధించిన ఈ జీప్రధాని ఫాడెనుగారును మాజీనౌకాదళశాఖామాత్యులగు హ్యూగ్స్‌గారును ఈ సలహాసంఘసమావేశమునకు హాజరగుచున్నారు. ప్రధానికర్టిసుగారు లేకుండుటచేత, ఈ సంఘముయొక్క ప్రస్తుత సమావేశమునకు సైనికమంత్రి ఫోర్డుగారే అధ్యక్షతవహింతురు.

"ఆస్ట్రేలియా పార్లమెంటును సమావేశపరచవలెను"

ప్రస్తుత యుద్ధ పరిస్థితులను చర్చించుటకును, వాటిని రెడుకొనుటకు ఆస్ట్రేలియా మంత్రివర్గము చేయుచున్న పనులను వివరించుటకును ఆదేశపు పార్లమెంటును సమావేశపరచవలెనని మాజీ ప్రధాని ఫాడెనుగారు కోరుచున్నారు.

బ్రిటిషు విమానమైనను నష్టము కాలేదు.

నిన్న సుమారు 9 మార్లు దాడిజరిగి యుండును. నేడుదయం రెండుమార్లు దాడి జరిగెను

జపాను యుద్ధతంత్రం

సింగపూరు, జనవరి 31:—

శత్రువు తూర్పుకోస్తాలో సింగపూరుకు 45 మైళ్ళదూరమునను, పడమరకోస్తాలో 40 మైళ్ళదూరమునను ఉన్నట్లు కొందరు ప్రముఖులు చెప్పుచున్నారు. కాని వారైనను మధ్య ప్రదేశములో సింగపూరుకు 25 మైళ్ళలోపుగానే ఉన్నట్లు తెలుపుచున్నారు.

పశ్చిమ కోస్తాప్రాంతములో యుద్ధము జరుగుచున్న సెడనాక్, కులాయికి 80 మైళ్ళ వాయవ్యమునన్నది. పశ్చిమకోస్తా ప్రాంతములో సెడనాకులోగాక పాంటియర్ బేసారు ప్రదేశముగూడ యుద్ధరంగముగా మారినది. పాంటియర్ బేసారుకు రెండుమైళ్ళ దక్షిణమునన్నది. పాంటియర్ కెచిల్‌నుండి తూర్పుగా పోవు రోడు మలయాలో ఉత్తరమునుండి దక్షిణ అగ్రమునకు పోవుచున్న ప్రధానరోడు కనుపించును. ఆరోడును పట్టుకొనినచో, మలయా దక్షిణ అగ్రమును సింగపూరుతో కలుపు వంతెన మార్గమువద్దకు కొనిపోవును. జపాను వారీ మార్గమునే అనుసరింతురు. పాంటియర్ కెచిలువద్ద తూర్పుగా నీలి పెద్దరోడు వంకకుపోకుండ సరాసరి దక్షిణమునకు పోదురని తలచుటకు వీలులేదు. అట్లు చేసినచో బురదనేలలలో ప్రయాణము చేయవలసియుండును. కాబట్టి అట్లుచేయరు.

పడమటికోస్తానుండియు, మధ్యప్రదేశమునుండియు తూర్పుకోస్తానుండియు వచ్చు జపానుసేనలు సింగపూరుకుపోవు వంతెన మార్గమువద్ద కలసికొని సింగపూరుకుపోవ సమకట్టును.

మలయా దక్షిణ అగ్రమునన్న జోహోరు బహ్రూలో జోహోరుబహ్రూ సంస్థానాధీశుని సుందరభవనము కలదు. ప్రపంచ యాత్రికు లీభవనసౌందర్యమును చూచి ఆశ్చర్యపడిరి.

సింగపూరుపై విమానసంరంభం హెచ్చుచున్నది

సింగపూరుపై శుక్రవారంరాత్రి శత్రువిమానసంరంభం బాగా హెచ్చెనుగాని నష్టవివరములు తెలియుటలేదు.

గురువారం 12 గురు మరణించిరి. మంది గాయపడిరి. శుక్రవారం పగలు గురు మరణించిరి. 256 గురు గాయ...

ఆస్ట్రేలియా మంత్రివర్గాభిప్రా...

సైనికమంత్రి ఫోర్డుగారిట్లు చెప్పిరి:—

"జపానుపై దండయాత్ర ఇప్పట్లో జరగదని బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు తెలిపిన అభిప్రాయముతో మా మంత్రివర్గము ఏకీభవించుటలేదు. అట్టి దండయాత్రను ఎదుర్కొనుటకు సకల సన్నాహములూ నరించుచున్నది. బ్రిటను పై జర్మనీ దండయాత్ర గావించుటకన్న, జపాను ఆస్ట్రేలియాపై దండయాత్ర గావించుట సులభము. ఆస్ట్రేలియాను తన చేతిలో నుంచుకొనుటలో జపానుకు అనేక ప్రయోజనములు సిద్ధించును. కనుక జపాను త్వరలో అట్టి ప్రయత్నము చేయుననియే ఊహింపవలసియున్నది. జపానువారు అమానుషశక్తి సంపన్నులని మేము నమ్ముటలేదుగాని వారి వల్ల మాకు తటస్థింపనున్న ఆపాయమును చుముకన త్రెయుటకు వీలులేదు. ఆపాయమును గడచుటకు మాకు సహాయము అవసరము. శీఘ్రముగా చర్యకై కొనవలెను.

డచ్ ఈస్టిండీసును అద్భుతముగా యుద్ధము చేయుచున్నది ఇందుకు ఆస్ట్రేలియా కృతజ్ఞతాపూర్వకమగు ప్రశంసను తెలియజేయుచున్నది. డచ్ అమెరికను నౌకాదళములు సమీపంలో దక్షిణమునకు త్రోసుకొని వచ్చుచున్న గొప్ప జపానునౌకాదళముపై గట్టిగా దెబ్బకొట్టెను. గొప్పనష్టమును కలిగించి, ఓడలు చెక్కలు చెక్కలు జపానునావలను ధ్వంసము చేయుసమర్థతను కనబరచెను.

బ్రిటిషుపత్రిక సమ్మతము

లండను, జనవరి 31:—

లండనుపత్రికయగు డెయిలీ టెలిగ్రాఫ్ సంపాదకీయములో ఇట్లువ్రాసినది:—

"పసిఫిక్ యుద్ధనిర్వహణ విధానసిద్ధయ సంఘ యుయొక్క నామము బ్రిటనులో కాకా అమెరికా సంయుక్తరాష్ట్రీ ముఖ్యపట్టణము వాషింగ్టనులో నే ఉండవలెనని ఆస్ట్రేలియా కోరినది. ఆ సంఘములో ఏ దేశమునకెంత ప్రాతినిధ్యముండవలెను, సంఘమునకెంత అధికారముండవలెను అను విషయమై బ్రిటను ఆస్ట్రేలియాలకు తగాదా లదయినదని నమ్మరచ్చును. యుద్ధము జరుగవలసిన విధమును నిర్ణయించుటలో పాల్గొనుటకు ఆస్ట్రేలియా న్యూజీలాండుల కధికారముండవలెననుట చాలా సబబైనకోరిక. ఆ కోరికపట్ల బ్రిటిషు ప్రజలు సానుభూతి కలిగియున్నారు పసిఫిక్ యుద్ధము (జపానుతో యుద్ధము) నిర్వహించవలసిన విధమును, బ్రిటనుతో కన్న అమెరికా సంయుక్తరాష్ట్రములతో కలసి నిరంతరము చర్చించుటయే ఎక్కువముఖ్యము కనుక ఈసంఘము వాషింగ్టనులోనే సమావేశ మగుచుండవలెనని ఆస్ట్రేలియా కోరుట సబబే.

పసిఫిక్ యుద్ధమును గురించి బ్రిటిషు ప్రజలతోపాటు పార్లమెంటు గూడ చాలా శ్రద్ధ వహించియున్నది. బ్రిటిషు పార్లమెంటు చర్చలవల్ల విదితమైనది. బ్రిటను, అశ్రద్ధ చేయుచున్నదను ఆరోపణ నిరాధారము."

మీ ఊపిరిలో దుర్వాసన ఉండిన ఆరోగ్యము సరిగా ఉండదు

ప్రతిదినము మీకాలేయమునుండి 2 పింటుల పైత్యరసము పేగులలోనికి ప్రవహించుచుండనిపక్షమున మలబద్ధముఏర్పడును. తిన్న ఆహారము సరిగా జీర్ణముకాక 28 అడుగుల పొడుగున్న పేగులలో కుళ్లుచుండును. ప్రతి 6 నిమిషములకు ఈ కుళ్లిన పదార్థములనుండి విష

కాంగ్రెసు క్రొత్తనిర్మాణ కార్యక్రమము

శ్రీవృష్ణ ... 1942 సం॥ ... శ్రీ అబులుకలాం ... సదు వివరణ

రా 11-56 ...

తు। ప్రథం ... కాంగ్రెసువారి సభలో ... నుపన్యాసము

సో॥ క ...

రా 11-5 ...

"తి పల్లెలోను ప్రజాసంఘము నేర్పడవలెను"

పాట్నా, జనవరి 30 —

ఈవారపాటున్న పాట్నాలో రాష్ట్రీయ కాంగ్రెసుకార్యవంఘసభలో మౌలానా అబులుకలాం ఆజదుగారు మాట్లాడగా "కాంగ్రెసువారందరు భారత కాంగ్రెస సంఘంవారి సందేశమును గ్రామాలలోవున్న వారికందరికి స్పష్టంగా తెలిసేలాగు బోధించవలెను వకవేళ ఇండియాలో యుద్ధం జరిగినా, గ్రామాలలో ప్రజలు తమకార్యములను మామూలుప్రకారం జరుపుకుంటూనే వుండవలెను" అని మౌలానా ఆజదుగారి సభలో చెప్పారు

తరువాత మౌలానా ఆజదుగారు నేడు సాయంకాలము జరిగిన బహిరంగసభలో కూడా వుపన్యసించారు ఈ సభలో మౌలానాగారి రీతిగా చెప్పారు.

"గార్ధాలో ఆమోదించబడిన తీర్మానంలో భారతి కాంగ్రెసు సంఘంవారు క్రొత్త నిర్మాణ కార్యక్రమమును ప్రకటించారు యుద్ధం జరుగుతూ వున్నంతకాలము ప్రజలవలంబించ వలసిన పద్ధతిని కాంగ్రెసు సంఘంవారు నిర్ధారణ చేశారు "ఇండియాలో యుద్ధంజరిగినా ప్రజల సాంఘిక ఆర్థిక జీవితము విచ్ఛిన్నము కాకూడదు ప్రజలకు ప్రభుత్వమువారికి సంఘర్షణములు జరుగకూడదు యుద్ధం వచ్చినప్పుడు పడిన ప్రజలకు దేశంలో ప్రభుత్వసంఘములన్నూ యితర సంఘాలన్నూ కూడా కాంగ్రెసు పతాకంతో కలసి పనిచేయవచ్చును" అని కాంగ్రెసు సంఘంవారు నిర్ణయించారు కాంగ్రెసువారి మరతుల కిటువంటి సమయంలో కూడా బ్రిటను దొరతనంవారు రంగీరించక పోవుటవల్ల ఇండియాలో యేర్పడిన పరిస్థితులలో ప్రజలు కాంగ్రెసువారు అవలంబించుటకు సాధ్యమైన కార్యక్రమం ఇదే కాబట్టే ప్రజలందరు వకరికొకరు సహాయం చేసుకోవడం యిప్పుడు చాలా అవసరం గనక ప్రజలందరు యీ కార్యక్రమమును శ్రద్ధగా కొనసాగిస్తూ వుండవలెను ఇండియాలో యుద్ధంజరిగినా ప్రజల సాంఘిక ఆర్థిక జీవితము విచ్ఛిన్నము కాకూడదు ప్రజలకు ప్రభుత్వమువారికి సంఘర్షణములు జరుగకూడదు యుద్ధం వచ్చినప్పుడు పడిన ప్రజలకు దేశంలో ప్రభుత్వసంఘములన్నూ యితర సంఘాలన్నూ కూడా కాంగ్రెసు పతాకంతో కలసి పనిచేయవచ్చును